సాక్షి
పల్నాడు
ఆదివారం । 27 । ఆగస్టు । 2023




కుంకుమబండ్లతో గ్రామోత్సవం

పాలువాయి(రెంటచింతల): పాలువాయి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి కొలుపులలో భాగంగా శనివారం గ్రామస్తులు వైభవంగా కుంకుమ బండ్లతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు.




కార్తికేయుని సేవలో..

మోపిదేవి(అవనిగడ్డ): మోపిదేవిలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని హైకోర్టు న్యాయమూర్తి సుజాత కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 522.30 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

పల్నాడు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94906 19395 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పెదకూరపాడు	రూ. 565/-	నరసరావుపేట	రూ. 735/-
గురజాల	రూ. 920/-	వినుకొండ	రూ. 1,075/-
మాచెర్ల	రూ.1,095/-	సత్తెనపల్లి	రూ. 950/-
చిలకలూరిపేట	రూ. 980/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

27-08-2023

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

29న గవర్నర్ రాక

ఏఎన్‌యూ : రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ఈ నెల 29వ తేదీన ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి రానున్నారు. గవర్నర్ పర్యటనను రాజ్‌భవన్ అధికారికంగా ఖరారు చేసింది. 29న ఉదయం 11 గంటలకు గవర్నర్ ఏఎన్‌యూకి చేరుకుంటారు. యూనివర్సిటీ చాన్సలర్ హోదాలో స్నాతకోత్సవంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.50 గంటలకు ఏఎన్‌యూ నుంచి బయలుదేరి 1.20 గంటలకు విజయవాడలోని రాజ్‌భవన్‌కు చేరుకుంటారు.

రేపు షూటింగ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక

గుంటూరు వెస్ట్ (క్రీడలు): గుంటూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మెన్ అండ్ ఉమెన్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కిషోర్‌బాబు శనివారం తెలిపారు. పోటీలను సోమవారం మంగళగిరిలోని వీటీజేఎం అండ్ ఐవిటీఆర్ డిగ్రీ కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 8వ తేదీ నుంచి 10 వరకు నెల్లూరు జిల్లా కావలిలో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాలకు 86399 22978 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

కొల్లిపరలో 11.2 మి.మీ వర్షం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు జిల్లాలో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు అత్యధికంగా కొల్లిపర మండలంలో 11.2 మిల్లీ మీటర్లు వర్షం పడగా, అత్యల్పంగా గుంటూరు తూర్పులో 1.2 మి.మీ వర్షం పడింది. వివిధ మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి... ప్రత్తిపాడు 5, కాకుమాను 4, మంగళగిరి 3.2, దుగ్గిరాల 2.8, చేబ్రోలు మండలంలో 1.6 మి.మీ చొప్పున వర్షం పడింది.

1న సామూహిక వరలక్ష్మీ వ్రతం

అమరావతి: పవిత్ర శ్రావణమాసంలో మూడవ శుక్రవారం స్థానిక అమరేశ్వరాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపీనాథ్ శర్మ శనివారం తెలిపారు. ఆలయ రెండవ ప్రాకారంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై అమ్మవారిని అలంకరించి వందలాది మంది ముత్తయిదువులతో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరింపచేస్తామన్నారు. పాల్గొనే భక్తులు ఆలయ కార్యాలయంలో ముందుగా తెలియచేయాలన్నారు. శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకల్లా దేవాలయానికి రావాల్సి ఉంటుందన్నారు.

రేపటి నుంచి పీఈటీల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

నరసరావుపేటఈస్ట్: పాఠశాల విద్యా కమిషనరేట్ ఆదేశాల మేరకు ప్రతి నెలా 28వ తేదీన పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉపాధ్యాయులకే పరిమితమైన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను వ్యాయామ ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేయాలని పాఠశాల విద్యా కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. సమావేశాలకు జిల్లా పరిధిలోని అన్ని యాజమాన్యాలలో పని చేస్తున్న పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను జెడ్పీ హైస్కూల్, శంకరభారతీపురం(నరసరావుపేట), జెడ్పీ హైస్కూల్, సుగాలీకాలనీ, సత్తెనపల్లి, జెడ్పీ హైస్కూల్ (ఎస్ఎస్) చిలకలూరిపేట, జెడ్పీ హైస్కూల్, పెదకూరపాడు, జెడ్పీ హైస్కూల్ (బాలికలు) వినుకొండ, జెడ్పీ హైస్కూల్ (బాలురు)మాచర్ల, జెడ్పీ హైస్కూల్, పిడుగురాళ్ల పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్టు వివరించారు.

పేదల అభ్యున్నతే సీఎం లక్ష్యం

- వంకాయలపాడులో రూ.21.51 కోట్లతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల నిర్మాణం
- ప్రారంభించిన మంత్రులు విడదల రజని, మేరుగ నాగార్జున



వంకాయలపాడులో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకులాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు విడదల రజని, మేరుగ నాగార్జున

యడ్లపాడు: పేద, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన సాగిస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా వంకాయలపాడులో రూ.21.15 కోట్ల సాంఘిక సంక్షేమశాఖ నిధులు, మనబడి నాడు-నేడు నిధులు రూ.36లక్షలతో 8.5ఎకరాల్లో అత్యాధునిక వసతులతో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాల వసతి భవనాన్ని మంత్రి రజిని, పాఠశాల భవనాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ప్రారంభించారు. సభలో తొలుత మంత్రి రజిని మాట్లాడుతూ పేదల పిల్లలు పనులు వదిలి బడిబాట పట్టేలా తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పు తెచ్చినది జగనన్న ప్రభుత్వం అన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో రాజాపేటలో గురుకుల పాఠశాల మొదటి కాగా, తాజాగా ప్రారంభించిన వంకాయలపాడు పాఠశాల రెండోదన్నారు. నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్ని నాడు-నేడు కింద చేర్చి అన్ని వసతుల్ని కల్పిస్తున్నామన్నారు. వైద్య రంగంలో కూడా క్షేత్రస్థాయి నుంచి వైఎస్సార్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం, ప్రతినెలా రెండుసార్లు దర్శించడం, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు అన్నింటా పేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేశారన్నారు. నాడు-నేడుకు రూ.16వేల కోట్లు, సెప్టెంబర్ నుంచి ఐదు మెడికల్ కాలేజీలను ప్రారంభించబోతున్నామన్నారు. సుమారు రూ.500 కోట్ల ఖర్చుతో మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. సీఎం వీటన్నింటిని ఎవరి కోసం చేస్తున్నారో ఆలోచన చేయాలన్నారు. పేదల పిల్లలు లాయర్లు, ఇంజినీర్లు, ఇతర రంగాల్లో రాణించాలనే లక్ష్యంతో విద్యను ప్రోత్సహిస్తున్నారన్నారు. విద్యతోనే పేదల తలరాతను మార్చాలనే బలమైన నమ్మకంతోనే ఆ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ పాఠశాల నిర్మాణం కోసం మన ప్రభుత్వం ఏకంగా రూ.21.15 కోట్లు, నాడు -నేడు ద్వారా రూ.36 లక్షల నిధులు ఖర్చుచేసి 8.5 ఎకరాల్లో 500 మంది విద్యార్థులకు సరిపడా వసతి కల్పించినట్లు తెలిపారు.

పల్నాడు జిల్లాలో ఎంతో అభివృద్ధి

జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 1.57 లక్షల మందికి అమ్మ ఒడి ద్వారా రూ.250 కోట్లు, నాడు-నేడు తొలిదశలో రూ.150కోట్లు, రెండో దశలో రూ.350 కోట్లు ఖర్చు పెట్టనున్నామని తెలిపారు. రూ.22 కోట్లతో ఇంతటి సౌకర్యాల్ని కల్పించడం జరిగిందని, ఈ సదుపాయాల్ని సద్వినియోగం చేసుకుని పిల్లలు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సాంఘిక సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ సాయినాగార్జున యాదవ్ విద్య విలువల్ని, దానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని వివరించారు. కార్యక్రమంలో గురుకుల స్కూల్ డీసీవో కె పద్మజ, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు టి రాజేంద్రప్రసాద్, ఎం వీరారెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జెడ్పీటీసీ ముక్తా వాసు, ఎంపీపీ పి ఝాన్సీ, వైస్ ఎంపీపీ నాజులా, సర్పంచ్ వి నరసింహారావు, ఎంపీటీసీ సభ్యులు బి బొల్లయ్య, పార్టీ నాయకులు విడదల గోపీ, గంటా శంకర్, సొసైటీ చైర్మన్ బి.శివరామకృష్ణ, గురుకుల పాఠశాల ఎస్ఎం కమిటీ చైర్మన్ బి శ్రీను, వైస్ చైర్మన్ విజయ్‌బాబు, ప్రిన్సిపాల్ టి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ విద్యా పథకాలు దేశానికే ఆదర్శం

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున

ఏపీలో అమలు చేస్తున్న విద్యా పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. మూడు నెలల కాలంలోనే పల్నాడు జిల్లాలో ప్రారంభించిన రెండో పాఠశాల వంకాయలపాడు గురుకులం అన్నారు. విద్యా రంగంలో గత ప్రభుత్వ పాలనకు..ప్రస్తుత ప్రభుత్వ పాలన తీరుకు ఏపీ గురుకుల పాఠశాలలు చూస్తే తెలిసిపోతుందన్నారు. అసమానతలు పోయేలా నాడు-నేడుతో కోట్ల రూపాయలు విద్యారంగానికి వెచ్చిస్తూ పైసా ఖర్చు లేకుండా సకల సదుపాయాలతో ఉచిత విద్యాబుద్ధుల్ని కల్పించిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అంబేడ్కర్ జీవితాన్ని ఆదర్శంగా, ఆయన రచించిన రాజ్యాంగాన్ని మార్గదర్శకంగా తీసుకుని పారదర్శక పాలన సాగిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అన్నారు. బాబు హయాంలో పేదరికం 11.50 శాతం ఉంటే, జగనన్న ప్రభుత్వంలో 6శాతానికి తగ్గిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వంటి నిస్వార్థ రాజకీయ నాయకుడికి రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు నాగార్జున, రజిని

పేరుకుపోతున్న సెస్ బకాయిలు



గురజాలలోని గ్రంథాలయం

- మునిసిపాలిటీల్లో రూ.10.61కోట్లు
- గ్రామ పంచాయతీల్లో రూ.74లక్షలు

జిల్లాలో గ్రంథాలయాలు	
జిల్లా గ్రంథాలయం	1
గ్రంథాలయ శాఖలు	97
గ్రామీణ గ్రంథాలయాలు	41
పుస్తక పంపిణీ కేంద్రాలు	100

గురజాల: గ్రంథాలయాలకు చెల్లించాల్సిన సెస్ బకాయిలు పేరుకుపోతున్నాయి. మున్సిపాలిటీలు, పంచాయతీలు గ్రంథాలయ సెస్ ప్రజల నుంచి వసూలు చేస్తున్నప్పటికీ ఆ శాఖకు మాత్రం చెల్లించడం లేదు. దీంతో గ్రంథాలయాల నిర్వహణ ఆ శాఖకు తలకుమించిన భారంగా మారింది. ప్రతి ఏటా పంచాయతీలు, మునిసిపాలిటీలు క్రమం తప్పకుండా ఇంటి పన్నులు వసూలు చేస్తున్నాయి. గ్రంథాలయ సెస్‌ను 8శాతం ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. కానీ వసూలు చేసి పన్నులను పంచాయతీ, మునిసిపాలిటీ పాలకవర్గాలు, ఆ శాఖ అధికారులు జిల్లా గ్రంథాలయ శాఖకు చెల్లించడం లేదు. ఈ విషయం జిల్లా పంచాయతీ అధికారులకు చీమకుట్టినట్టు కూడా ఉండటం లేదు. ప్రజాప్రతినిధులు ఉన్నత స్థాయి అధికారులు స్పందించి జిల్లా గ్రంథాలయాలకు బకాయిలు జమ చేసే విధంగా కోరుతున్నారు.

బకాయిలు వివరాలు ఇలా..

పల్నాడు జిల్లాలో పంచాయతీ, మునిసిపాలిటీల నుంచి గ్రంథాలయాలకు చేరాల్సిన సెస్ బకాయిలు పేరుకుపోతున్నాయి. పల్నాడు జిల్లాలో 28 మండలాలకుగాను 524 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

చిలకలూరిపేట	రూ.2,87,00,000
మాచర్ల	రూ.1,18,00,000
నరసరావుపేట	రూ.3,80,00,000
పిడుగురాళ్ల	రూ.1,82,00,000
సత్తెనపల్లి	రూ.44,00,000
వినుకొండ	రూ.5,00,000
గురజాల	రూ.16,00,000
దాచేపల్లి	రూ.29,00,000
గ్రామ పంచాయతీలు	రూ.74,60,000



సరైన వసతులు లేవు

గ్రంథాయాల ద్వారా నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. గతంతో పోల్చితే ప్రస్తుతం గ్రంథాలయాలు మెరుగుపడ్డాయి. పాఠకులకు సరైన వసతులు ఉండటం లేదు. పాఠకులకు మెరుగైన వసతులు కల్పిస్తే ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించేందుకు గ్రంథాలయాలు ఉపయోగపడతాయి.

-సుంకర ఇస్మాయిల్, ఇనపరాజుపల్లె



అభివృద్ధి కుంటుపడుతోంది

గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలు వసూలు చేసిన 8 శాతం సెస్‌ను గ్రంథాలయ శాఖకు జమచేయడం లేదు. దీంతో అభివృద్ధి కుంటుపడుతుంది. గతంలో సీఎఫ్ఎంఎస్‌లో నేరుగా పడేవి గతకొన్ని సంవత్సరాలుగా ఆ విధంగా జరగడం లేదు. వెంటనే గ్రామ పంచాయతీ, మునిసిపాలిటీ అధికారులు స్పందించి సెస్‌ను వెంటనే చెల్లించాలి.

-బత్తుల దేవానంద్, చైర్మన్, గ్రంథాలయ సంస్థ

జీజీహెచ్‌లో పెట్ సీటీ స్కాన్‌కు టెండర్లు

గుంటూరు మెడికల్ : గుంటూరు జీజీహెచ్‌లో పెట్ సీటీ స్కాన్ పంపిణీ చేసేందుకు టెండర్లను ఆహ్వానిస్తూ శనివారం ఏపీ ఎంఎస్ఐడీసీ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. గుంటూరు జీజీహెచ్ నాట్కో క్యాన్సర్ సెంటర్‌లో పెట్ సీటీ స్కాన్ అందుబాటులోకి రావడం వల్ల రోగులకు ఎంతో మేలు జరుగుతోంది. ఈనెల 25 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు టెండర్లకు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. సెప్టెంబరు 9న టెండర్లు ఓపెన్ చేయనున్నారు.

రేపు జగనన్న విద్యా దీవెన కార్యక్రమం

బాపట్ల : జగనన్న విద్యా దీవెన కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లోని స్పందనహాలులో జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు పాల్గొన్నంటారని తెలిపారు.

HINDU COLLEGE
Approved by AICTE, New Delhi Affiliated to ANU, GUNTUR
Amaravathi Road Campus, GUNTUR-2.
ఈ క్రింది కోర్సులలో అడ్మిషన్లు జరుగుచున్నవి
1) MCA 2) MBA
3) MBA - HOSPITAL MANAGEMENT
గమనిక : విద్యార్థినులకు హాస్టల్ వసతి కలదు.
వివరాలకు: For MCA : 83175 21355
For MBA : 70138 76153
Sd- Secretary & Correspondent

అమ్మ సేవలు చిరస్మరణీయం

మదర్‌థెరిస్సాకు ఘన నివాళులర్పించిన కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట: ప్రపంచ దేశాలు మదర్ థెరిస్సా సేవలను గుర్తించాయని, అందుకే పోప్ ఆమెకు సెయింట్ హోదా కల్పించారని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక పల్నాడురోడ్డులో శనివారం విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం మదర్ థెరిస్సా అన్నారు. అమ్మ చేసిన సేవలకు దేశ అత్యున్నతమైన భారతరత్న వరించిందన్నారు. మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈనెల 26 నుంచి సెప్టెంబర్ 4 వరకు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. భారీ కేకును కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ముదిరాజు, గిరిజన, మాదిగ కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.


లారీ, కారు ఢీ-మహిళ మృతి

- నలుగురికి గాయాలు
- పెళ్లి వేడుకకు వెళ్తుండగా ప్రమాదం



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐలు

మేదరమెట్ల: ఓ పెళ్లి వేడుకలో పాల్గొనేందుకు వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన మండల కేంద్రమైన కొరిశపాడు జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. నెల్లూరు ఏసీ నగర్ రామమందిరం సమీపంలో నివాసం ఉంటున్న కొంతమంది కలిసి కారులో చిలకలూరిపేటలో పెళ్లి వేడుకకు వెళ్తున్నారు. అదే సమయంలో చెన్నై నుంచి జార్ఖండ్‌కు వెళ్తున్న లారీ కొరిశపాడు ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపానికి రాగానే డ్రైవర్‌కు యూరిన్ పోసుకుందామని లారీని ఒక్కసారిగా ఎడమ పక్కకు తిప్పాడు. దీంతో కారు లారీని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న మల్లీశ్వరీ శ్రీనివాసులు (40) అక్కడికక్కడే దుర్మరణం చెందగా డ్రైవర్ ఆనందకుమార్, సుధా, మహేష్, కిరణ్‌లకు రక్తగాయాలు అయ్యాయి. కాగా క్షతగాత్రులను అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి తరలించారు. ప్రమాద స్థలాన్ని అద్దంకి రూరల్ సీఐ ఉమేష్, మేదరమెట్ల ఎస్సై నాగశివారెడ్డి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

Lalitha
Group of Hospitals
LALITHA SUPER SPECIALITIES HOSPITAL
27-08-2023 నుండి ప్రత్యేక వైద్య సేవలు ప్రారంభం
అత్యాధునిక గుండె మరియు రక్తనాళాల ప్రత్యేక వైద్య సేవలు
కాంప్లెక్స్ పెరిఫెరల్ ఇంటర్వెన్షన్
సీమెన్స్ 128 స్లైస్ — కరోనరీ CT యాంజియోగ్రామ్
DYNA - CT తో కూడిన 3డి క్యాథ్ ల్యాబ్
డాక్టర్ అనురాగ్ పోలవరపు
09 AM - 06 PM

ఆరియా క్యాన్సర్ సెంటర్
మెడికల్ ఆంకాలజీ
సర్జికల్ ఆంకాలజీ
కాంప్రెహెన్సివ్ క్యాన్సర్ కేర్
మామోగ్రామ్
క్యాన్సర్ స్క్రీనింగ్

డాక్టర్ స్రవంతి బైరపునేని
MD DM (మద్రాస్ మెడికల్ కాలేజీ)
కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ & డైరెక్టర్
10 AM - 06 PM
లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్

సత్తెనపల్లి రూరల్ సీఐగా ప్రేమయ్య

నగరంపాలెం: పీసీఆర్, గుంటూరు జిల్లాలో ఉన్న పి.ప్రేమయ్యను పల్నాడు జిల్లా సత్తెనపల్లి రూరల్ సీఐగా, చిట్టెం కోటేశ్వరరావును సత్తెనపల్లి రూరల్ సీఐ నుంచి రేంజ్ వీఆర్‌కు బదిలీ చేశారు. ఈమేరకు ఐజీ జి.పాలరాజు ఉత్తర్వులు జారీ చేశారు.

సెయింట్ పీటర్స్ MPHW (F) ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్
(Grant - in aid institution)
ప్యారిసన్‌పేట, ఐతానగర్, తెనాలి, గుంటూరు జిల్లా.
Ph: 08644-231986, 9848052755, 9440347241
2023-24 (33వ బ్యాచ్) MPHW (F)/ANM ట్రైనింగ్ పొందుటకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నవి.
అర్హత : ఇంటర్మీడియట్ పాస్ (Any Group)
వయస్సు : 17-30 సం॥లోపు (SC, ST, BC లకు 5 సం॥ సడలింపు) (35 సం॥లలోపు) 31-12-2023 నాటికి 17 సం॥ నిండాలి.
కోర్సు కాలపరిమితి : 2 సంవత్సరాలు
ది.08-08-2023 నుండి 30-09-2023 వరకు మా ఇన్‌స్టిట్యూట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొనవలెను. రిజిస్ట్రేషన్ ఫీజు 50/- SC, ST, BC లకు రిజిస్ట్రేషన్ ఫీజు లేదు.
ఉచిత విద్య మరియు ఉచిత హాస్టల్ వసతి కలదు
పూర్తి వివరాలకు మా ఇన్‌స్టిట్యూట్ నందు సంప్రదించగలరు. మా ఇన్‌స్టిట్యూట్‌కు గవర్నమెంట్ కేటాయించిన జిల్లాలు : గుంటూరు, తూర్పు గోదావరి. - సెక్రటరీ

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నరసరావుపేట బ్రాంచ్ (0884), నరసరావుపేట, పల్నాడు జిల్లా

స్వాధీనత ప్రకటన

APPENDIX IV రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002. (స్థిరాస్తి కొరకు)

ఎందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ ... [illegible]

... తేది : 21.08.2023 ... సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్. ప్రదేశం : నరసరావుపేట

ఈ-ఓపీతో బహుళ ప్రయోజనాలు

- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యశాలల్లో సేవలు
- సత్తెనపల్లి ఏరియా ఆస్పత్రిలో ఈ-ఓపీ సేవలను ప్రారంభించిన మంత్రి అంబటి రాంబాబు


ఉత్తమ సూపరింటెండెంట్ అవార్డు అందుకున్న డాక్టర్ లక్ష్మణరావును సత్కరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి ఏరియా వైద్యశాల కార్పొరేట్‌కు దీటుగా పనితీరు మెరుగు పరుచుకుంటోంది. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు కృషి, అభివృద్ధి కమిటీ సహకారంతో వైద్య సేవలు, వసతులు, వనరులు పూర్తిస్థాయిలో మెరుగుపడుతున్నాయి. రోగులు తమ పేరు నమోదు (ఓపీ)కి గంటల తరబడి క్యూలో నిలబడే పని లేకుండా ఈ- ఓపీ కేంద్రాన్ని ప్రభుత్వ ఉద్యోగులకు (ఈహెచ్‌ఎస్) ప్రత్యేక సేవల విభాగాన్ని సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో శనివారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ప్రారంభించారు. అనంతరం జరిగిన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఏరియా వైద్యశాలను సమగ్ర అభివృద్ధి చేస్తున్నామని, గతంతో పోలిస్తే ప్రస్తుతం పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది నియామకం జరిగిందన్నారు. వైద్యులు శ్రద్ధ చూపించి రోగులకు మంచి సేవలు అందించాలన్నారు. వైద్యశాలకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో పలు అంశాలపై సమీక్షించారు. వైద్యశాలలో మురుగునీటి వ్యవస్థను సమగ్రంగా ఆధునీకీకరించాలని తీర్మానం చేశారు. ప్రస్తుత అభివృద్ధి కమిటీతో కొత్త కమిటీని త్వరలో వెల్లడిస్తామన్నారు. వైద్యశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణను రానున్న నూతన కమిటీలో కొనసాగిస్తామని అంబటి ప్రకటించారు. అనంతరం ఏడాది కాలంలో వైద్యశాలలో ఉత్తమంగా పనిచేసిన అన్ని విభాగాల్లోని సిబ్బందిని మంత్రి అంబటి సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆగస్టు 15న ఉత్తమ సేవలకు గాను కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం పొందిన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ బి.లక్ష్మణరావును ప్రత్యేకంగా సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో ఉమెన్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ గీతాహసంతి, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ ఎస్.రాజమోహన్ రెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ శ్రీధర్, భాగ్యలక్ష్మి, డెప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నాగపద్మజ, సతీష్, వైద్యశాల సిబ్బంది ఉన్నారు.

గౌడ్‌ల సంక్షేమం కోసం రూ.వెయ్యికోట్లు కేటాయించాలి

జైగౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు


మాట్లాడుతున్న రామారావు గౌడ్

సత్తెనపల్లి: భారత దేశవ్యాప్తంగా కల్లు గీత వృత్తిపై సమగ్ర చట్టం చేస్తూ గౌడ్‌ల కోసం ప్రత్యేకంగా ప్రతి రాష్ట్రం రూ.1000 కోట్లతో బడ్జెట్ ఏర్పాటు చేయాలని జైగౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ డిమాండ్ చేశారు. జైగౌడ్ ఉద్యమం పల్నాడు జిల్లా నూతన కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం సత్తెనపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రామారావు గౌడ్ మాట్లాడుతూ గౌడ్‌లపై జరుగుతున్న దాడుల నిరోధానికి చట్టం తేవాలని, తెలంగాణలో అమలు చేస్తున్నట్లుగానే వైన్ షాపుల్లో గౌడ్‌లకు 30 శాతం అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జైగౌడ్ ఉద్యమం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ మాట్లాడుతూ 52 లక్షల మంది గౌడ్ జనాభా కలిగిన రాష్ట్రంలో గౌడ్‌లు చట్టసభల్లో, రాజకీయ అధికారంలో హక్కులు, అవకాశాలు లేక అణిచివేతకు గురవుతున్నారన్నారు. అనంతరం సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా గాలి రాము గౌడ్, సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా తుళ్లూరు శివరామకృష్ణ గౌడ్, పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా మల్లాల రామాంజనేయులు గౌడ్ తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కమటం వెంకట సుబ్బయ్య గౌడ్, దర్శి అధ్యక్షుడు పోరుమామిళ్ల శ్రీను గౌడ్, జైగౌడ్ నాయకులు పాల్గొన్నారు.

VARAPRASAD REDDY INSTITUTE OF TECHNOLOGY
Approved by AICTE, Affiliated to JNTUK, UGC 2(f) 12 (b) recognized
Siddharth Nagar, Kantepudi(V), Sattenapalli(M), Palnadu(Dist)-522 438
APEAPCET - 2023 Category- B (Non-NRI) admissions
Applications are invited from eligible candidates for seeking 30 % Management Quota ('B'-Category) admission into the following courses: CSE-36, Artificial Intelligence & Data Science-18, Cyber Security-18, IOT-18, ECE-18, EEE-9, MECH-9 & CIVIL-9 Applications can be obtained from the college office. The last date for submission of filled in applications is 06.09.2023. Seats shall be filled in as per APSCHE guidelines.
For admissions Contact: 9948766623/24/25.
Sd/-Principal

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారతీనగర్ బ్రాంచి : సర్వీస్ రోడ్డు, భారతీనగర్, విజయవాడ - 520008

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భారతినగర్ బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు ... ది. 12-09-2023న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. ...

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ కోయ విష్ణు మహేశ్వరరావు, తండ్రి : కె. వెంకటేశ్వరరావు, డి.నెం. 33-16, దుర్గ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 102, బారిస్టర్ వీధి, అనిల్ ఎస్టేట్ దగ్గర, సీతారాంపురం, విజయవాడ-520002. 2) శ్రీ ముసునూరి సురేష్, తండ్రి : ముసునూరి రమేష్ బాబు, డి.నెం. 48-11/8-10, ... విజయవాడ - 520008.
బకాయి మొత్తం : ది. 31-03-2021 నాటికి రూ. 67,82,019.86 ... ది. 01-04-2021 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : శ్రీ కోయ విష్ణు మహేశ్వరరావు గారి పేరిట రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 331/2017, తేది : 02-02-2017. ... ప్లాట్ నెంబర్లు : 53, 54, 59, 60, 61 & 62 నందు 1177.76 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము.
ఐటమ్ నెం. 1 : ప్లాట్ నెం. 53 నందు 222.22 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి హద్దులు ...
ఐటమ్ నెం. 2 : ప్లాట్ నెం. 54 కి చెందిన 183.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి హద్దులు ...

రిజర్వు ధర : రూ. 19,08,000/- | ధరావత్తు : రూ. 1,90,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

2) ... బకాయి మొత్తం : ది. 31-03-2021 నాటికి రూ. 68,18,012.86 ... ఆస్తి వివరములు : ... 328/2017, తేది: 02-02-2017 ...

రిజర్వు ధర : రూ. 19,23,000/- | ధరావత్తు : రూ. 1,92,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

3) ... బకాయి మొత్తం : ది. 30-09-2019 నాటికి రూ. 1,09,97,301.01 ... ఆస్తి వివరములు : రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 7410/2016, తేది : 17-09-2016 ...

రిజర్వు ధర : రూ. 16,20,000/- | ధరావత్తు : రూ. 1,62,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

... https://www.ibapi.in ... www.unionbankofindia.co.in ... నెం. 8885644617 (M), ... ubin0564061@unionbankofindia.bank వద్ద సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

తేది : 26-08-2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION
■ శ్రీనివాస కోచింగ్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified, APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

ADMISSIONS
■ ఉచిత విద్య, ఉచిత వసతి SC, ST, BC, మైనార్టీ విద్యార్థులకు ANM,GNM, అనస్థీషియా, రేడియోగ్రఫి,OT,మెడికల్ ఇమేజింగ్,DMLT,మేల్ నర్సింగ్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. 8885999144

COACHING
■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2024 అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

■ Best Coaching for NEET Physics from Senior Lecturer. Free DEMO Classes. Contat Cell: 9866324681.

DISTANCE EDUCATION
■ ఓపెన్ 10th, ఇంటర్ మరియు BA, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA, ITI లకు పాస్ గ్యారంటీ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801

PARAMEDICAL
■ ప్రభుత్వ పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్లు DMLT, Ophthalmic, Radiographic, Medical Imaging, Anesthesia, Cardiology, OT Technician, Dialysis, Optometry ECG, Cathlab, Health Assistant, విద్యార్హత : ఇంటర్ ఎనీ గ్రూప్ స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు. పరమేశ్వరి కాలేజీ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్, ఒంగోలు. ✆ 72075 55686, 96408 24225

SPOCKEN ENGLISH
■ ఇంగ్లీషు 60 రోజులలో 60 గంటలతో సులభంగా మాట్లాడండి. రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరుకండి. బ్రాహ్మణ 10/4 అరండల్‌పేట, మాలకొండయ్య కాలనీ, గుంటూరు. 9440539029

REAL ESTATE
■ గుంటూరు సిటీ శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ వాస్తు ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో ఈస్ట్ & వెస్ట్ ప్రీమియం డూప్లెక్స్ విల్లాస్ అమ్మకానికి కలవు. ✆ 8328419438

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవానీ & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య మరియు అన్నివెంచర్‌ప్లాట్లుఅమ్మబడును. 9848779955

■ చిలకలూరిపేట క్రొత్త NH-16 ప్రక్కన గణపవరం ఇళ్ళ మధ్యలో మరియు కావూరు లింగంగుంట్లలో తక్కువ రేట్లకే ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. పొలాలు కొనాలన్నా/అమ్మాలన్నా సం: 7013338424

■ శ్రీ భ్రమరాంబపురం కాలనీ & మల్లిఖార్జునపురం కాలనీ & UDA అప్రూవ్ ప్లాట్స్ & జనచైతన్య వెంచర్‌లో ఉన్న ప్లాట్స్ అ/కొ. సెల్ : 9848986831

■ గుంటూరు to విజయవాడ to కంకిపాడు వరకు లింగమనేని రాఘవ జనచైతన్య అభినందన వెంచర్‌లో మీ ప్లాట్ అమ్మాలన్నా కొనాలన్నా (సం)మీ RK : 73824 22777, 94942 87778

■ 12000Sft Commercial Hospital Building for Rent in Eluru, Near Old Bus Stand, Contact Cell: 9848112379.

AGRI LAND FOR SALE
■ బాపట్లజిల్లా, కొరిశపాడు (మం.), దైవాలరావూరు గ్రామంలోని యర్6-81సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర॥ ✆ 99891 57441, 97047 96098.

FLAT FOR SALE
■ తెనాలిసిటి సుల్తానాబాద్ సెంటర్ నుండి మెయిన్ రోడ్, 2వలైన్ సాయిమిత్ర రెసిడెన్సీ నందు 3 BHK, 1500 Sft, 1st ఫ్లోర్, వెస్ట్‌ఫేసింగ్ ఫ్లాట్, 50ల॥లకే అమ్మబడును. 8096130742, 9866671346

■ రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్‌కి దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft) Westఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్. అంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■ గుంటూరు విద్యానగర్, 1వలైను, ఆంజనేయస్వామి గుడికి దగ్గరలో శ్రీ విష్ణు ... [illegible]

■ 2 BHK, 3 BHK అపార్టుమెంట్లు అందుబాటు ధరలో అమ్మకం. విజయవాడ, మంగళగిరి NRI హాస్పిటల్ వెనుక గేటెడ్ ట్రిపుల్ గార్డెన్స్‌నందు కొనదలచిన వారు కాల్ చేయండి. ఫోన్ : 98480 82879

HOUSE FOR SALE
■ తెనాలి చెంచుపేట అమరావతి ప్లాట్స్‌లో ఉదా ప్లాట్స్ LIG 87B 156 చ॥గ॥ 35x40 కొలతలతో 60 అ॥మెయిన్‌రోడ్డు తూర్పుఫేసింగ్ పాత ఇల్లు అమ్మకము. 7989718687, 7732022555

■ న్యూ ఇండిపెండెంట్ హౌస్ (2BHK 100 చ॥గ॥) ఫుల్ ఫినిష్డ్ 50 లక్షలు, ఐతానగర్ తూర్పు ఫేస్, గోలిడాంక రోడ్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర: 9908971439.

LAND FOR SALE
■ పొలం అమ్మబడును. నెల్లూరు జిల్లా, లింగసముద్రం మండలంలోని పూర్తి నీటి వసతితో రాళ్ళపాడు ప్రాజెక్ట్ వద్దగల 20 ఎకరాల పొలం అమ్మబడును. ధర. ఎకరం 6 లక్షలు ✆ 91609 61335

OLD BUILDINGS
■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు, వగుల గొట్టబడును, పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర: 9703290782, 9700442419

PLOT FOR SALE
■ బాపట్ల, సూర్యలంక మెయిన్‌రోడ్డు కనకద్రినగర్ బ్లూఫ్లైట్ హోటల్ దగ్గర 23 సెంట్లు తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మబడును. సెంటు 4,25,000/- Cont: 9701299939

■ చేబ్రోలు నందు అరబిస్కూల్ ప్రక్కన 177 చ॥గ॥ ఇంటి స్థలం (తూర్పు ఫేసింగ్) అమ్మకమునకు కలదు. 9490047679, 7661993739

■ గంధం స్టార్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఓపెన్ ఇంటి స్థలం కన్నా భూ చందన స్థలం మిన్న రూ.15లక్షలకు 200గజముల స్థలం వస్తే! అదే రూ.15లక్షలకు 4,840గజాల స్థలం వస్తుంది. 12సం॥లలో గంధం స్టార్ కోట్లలో వస్తుంది. 8341183101

■ అమరావతిరోడ్ లాం నందు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర మెయిన్ రోడ్‌కు దగ్గరలో గజం 9వేలు, కొన్ని ప్లాట్లు మాత్రమే ల్యాండ్ కన్వర్షన్‌తో అమ్మకమునకు కలవు. 9676798999

LEASE/ RENT
■ గుంటూరులో రెస్టారెంట్ అమ్మకానికి / లీజుకు కలదు. కిచెన్ ఎక్విప్‌మెంట్+ పూర్తి ఫర్నీచర్‌తో 70 సీటింగ్ కెపాసిటీ కలదు. అమ్మకానికి సిద్ధంగా ఉన్నది సంప్రదించండి. సెల్: 99129 98199

TO-LET / FOR SALE
■ గుంటూరు అరండల్‌పేట 9/2 లైను D.No. 6-9-28, గ్రౌండ్ ఫ్లోర్, 2వఫ్లోర్, 3వఫ్లోర్, 146 చగ॥(1200 Sft) సౌత్‌ఫేసింగ్ కమర్షియల్ అద్దెకు/అమ్మబడును ✆ 9700118383

TOLET
■ కొరిటిపాడు రామన్నపేట మెయిన్‌రోడ్, లక్ష్మీ పురం Exit, 3BHK ఇండిపెండెట్ హౌస్ N/F కార్‌పార్కింగ్, అన్నివసతులతో అద్దెకు కలదు ✆ 9848304099, 9951204099

■ 3 B/R East Face 2270 Sft Delux Flats Raghavendra Ridge Near Reliance. Ratnagiri nagar 1st Line 1km Gujjanagundla. Cont: 9100029529

■ నూతనముగా నిర్మించిన 2BHK ఫ్లాట్లు అన్ని వసతి సౌకర్యములతో అద్దెకు కలవు. A.T.అగ్రహారం, 11వ లైన్ చివర అద్దె 8500/- టూవీలర్స్ కలవు. 9701225111

TO-LET COMMERCIAL
■ గుంటూరు, విద్యానగర్, 1/4, లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌కు దగ్గర, గ్రౌండ్‌ఫ్లోర్, గవర్నమెంట్, ప్రైవేట్ ఆఫీస్‌లకు, కోచింగ్ సంస్థలకు, వ్యాపార సంస్థలకు, ప్లే స్కూల్‌కు అనుకూలం. 9885521339

■ గుంటూరు జూట్‌మిల్ ఎదురురోడ్డు TJPS కాలేజి ప్రక్కన శ్రీమాతాపిత నిలయం బిల్డింగ్‌లో ఈస్ట్‌ఫేసింగ్ షాప్స్/ ఆఫీసులు/ హాస్పిటల్స్‌కు అద్దెకు కలదు. 9491338840

■ గుంటూరు చంద్రమౌళీనగర్ 1వ లైను వెన్నల అపార్ట్‌మెంట్ గ్రౌండ్‌ఫ్లోర్ G4 (950 Sft) 2BHK కమర్షియల్స్‌కు అద్దెకు కలదు. 9440683993, 9177246487

■ అరండల్‌పేట, 11/1 డోర్ నెం. 6-11-42 నందు 1వ ఫ్లోర్ ఆఫీసు వర్కస్‌కు రెంటుకు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. ... [illegible]

WANTED BUILDING LEASE/ RENT
■ Wanted Building for Lease or Rent ... [illegible]

SERVICES

ASTROLOGY
■ శ్రీ అగస్త్యమహర్షి శివనాడి జ్యోతిష్యాలయము మీ బొటన వేలిముద్ర ద్వారా మీ భవిష్యత్తు, ప్రస్తుతం నుండి జీవితం చివరివరకు చెప్పబడును. దొంకరోడ్డు,గుంటూరు ✆ 8801207962

■ మీకు నిద్ర రావటం లేదా, ఆరోగ్య సమస్యలు ఉన్నాయా, డిప్రెషన్ కి గురిఅవుతున్నారా, టెన్షన్ ఫీల్ అవుతున్నారా, అయితే ఒకసారి బాబాని సంప్రదించండి. మీ సమస్య కేవలం ఒక గంటలో పరిష్కరించబడును. ఫోన్:8143569442, 8897145175

BUSINESS OFFER
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర: 9573633520, 9059633520.

■ స్త్రీ/పు రూ. 25000/- తో పార్ట్ / ఫుల్ టైం పనిచేస్తూ. ప్రతి నెల / వారం, మీకు సరిపడా ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ఫోన్ : 7416084527, 7416087357.

BEAUTICIAN COURSE
■ బ్యూటీషియన్ సెల్ఫ్ కోర్సు : రేపటి నుండి మొదలు. కేవలం 499 అప్లికేషన్ ఫీజుతో, కోర్సు ఉచితం. Govt. Regd సర్టిఫికేట్ ఇవ్వబడును. సంప్ర॥ 7331181802

BOREWELLS
■ విజయబోర్‌వెల్స్:4-1/2,6-1/2,7"&8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. హరిహరమహల్ ఎదురుగా, L.V.R క్లబ్ ప్రక్కన, గుంటూరు. 9866222717, 9848183887

FOR SALE
■ వివిధ జాతుల గోవులు అమ్మకం. మా వద్ద గిర్, కాంక్రేస్, పుంగనూరు మరియు ఒంగోలు జాతి ఆవులు అమ్మకమునకు కలవు. (సుమారు 20 ఆవులు) 9945133344

HEALTH CARE
■ ... [illegible]

WANTED
■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ రైల్వే గేటు దగ్గర HP పెట్రోల్ బంక్ నందు వంపుబాయ్స్ గర్ల్స్, సూ॥వైజర్స్ కావలెను & రిటైల్ షాపులో పని చేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను ✆ 8555834744

■ లేడి టెలికాలర్స్ (2) కావలెను. గుంటూరు లోని ఆఫీసులో పనిచేయుటకు 30సం॥లోపు యువతులు కావలెను. సంప్రదించండి. 9676515257, 9494953895

■ సాయి ప్రాపర్టీ & ప్రాజెక్ట్ లి॥కంపెనీ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్‌లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ స్త్రీ/ పురుషులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ కావలెను. అధిక ఆదాయం సంపాదించే అవకాశం. 9391476066

■ గుంటూరు, మంగళగిరి మధ్యలో IJM దగ్గర లేడీస్ టైలర్స్, డ్రస్, ఫ్యాన్సీ షాపులో అనుభవం గలవారు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. 9440472229

■ 100% బెడ్స్ ఆయుర్వేదిక్ హాస్పిటల్, భాష్యం, రామిశెట్టి క్యాంపస్ వెనుక గోరంట్లలో పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్-2, మెడికల్ షాపులో, క్లీనర్స్, ఆయాలు, వంటమనిషి కావలెను. 9440870099

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌ఫార్మర్స్ కం॥ నూతన బ్రాంచ్ నందు MS ఆఫీస్, Excel, Power Point అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ మరియు క్వాలిటీ కంట్రోల్ నందు B.Tech ఫ్రెషర్స్ అభ్యర్థులు కావలెను. సంప్ర: 9490157852

■ గుంటూరు కొత్తపేట నందు వంట చేయుటకు లేడి వంటమనిషి మరియు ఆయా కావలెను. సంప్ర: 9963287870

■ అసిస్టెంట్ మేనేజర్స్ కావలెను. జీతం: 17000/- అర్హత: డిగ్రీ పాస్, కంప్యూటర్ నాలెడ్జి, వయసు 28 సం॥-45 సం॥ లోపు. చిన్నారిలోకం షోరూమ్, గుంటూరు. 6300435839

■ గుంటూరు అరండల్‌పేట ప్రముఖ AC హోటల్ నందు పనిచేయుటకు నైట్ రిసెప్షనిస్ట్ బాయ్ మరియు హౌస్‌కీపర్ మహిళలు కావలెను. సంప్ర: 9090919126

■ జయలక్ష్మి హోండా టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు అసిస్టెంట్ సేల్స్ మేనేజర్స్, సీనియర్ అకౌంటెంట్స్, అకౌంటెంట్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సర్వీస్ ఫ్లోర్ ఇన్చార్జెస్, సర్వీస్ అడ్వైజర్స్, టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ ... [illegible]

■ Wanted Telecallers-5, Graphic Designer-2, ... [illegible]

■ Wanted Data Entry Operators & Campus Incharges to Work in a reputed Commerce College Sri Medha in Guntur. 92487 46002

■ Urgent Need Teachers for All Subjects and Wardens & DTP Operators. Cell: 8885356929

■ స్పా థెరపిస్ట్ (F) కావలెను. ఫ్రీ ట్రైనింగ్‌తో పాటు ఆకర్షణీయమైన జీతం+వసతి+ఇన్సెంటివ్స్ పొందండి. వయస్సు: 30 సం॥ లోపు. ప్లేస్: హైదరాబాద్. వివరాలకు 84649 77776

■ MEENAXY PHARMA(P) Ltd, Wanted Accountant-01, Sales Executives-2, MBA Marketing-4 at Hyderabad. ✆ 90005 95965, 96183 50980.

■ బాపట్ల ప్రముఖ షోరూం నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్-4, మెకానిక్స్-4, హెల్పర్స్-2, సర్వీస్ అడ్వైజర్స్-3, కంప్యూటర్ ఆపరేటర్-1 లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 92464 98115

■ ఆక్వా రంగంలో ప్రసిద్ధి గాంచిన త్రి మాని ఫాక్చరింగ్ కంపెనీ కొరకు జిల్లాల వారిగా డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. BRK ఇండస్ట్రీస్. సెల్: 91733 97339 / 94939 96939. brkindustries21@gmail.com

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/ నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd ఫోన్ : 9993568882, 9963489961.

■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥. జీ: 16,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్: 9390349765

■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, వార్డ్‌బాయ్స్, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901

■ TANMAYEE ఓల్డేజ్ హోమ్స్, YSR సర్కిల్ వద్ద ... [illegible]

ఈ క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి: 97030 13015, 97034 67843, 92904 02000